సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
అమరావతి
మంగళవారం 31 డిసెంబర్ 2024
పేజీలు 8




థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం

# అందుకే మానేశా..

## డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెల్లడి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రతి నటుడు ప్రేక్షకుడి నుంచి ప్రశంసలు కోరుకుంటాడని, అందుకే మొదటి రోజున థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తాడని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు.

మిగతా 6లో...



పేదల బియ్యం

# పంచేసుకున్నారా..!

వైఎస్ఆర్ కాలనీలో పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం

- 1 నుంచి 175 బ్లాకు దాకా టీడీపీ
- 176 నుంచి 253 బ్లాకు దాకా వైఎస్ఆర్ సీపీ
- ఒకరి ఇలాకాలో మరొకరికి నో ఎంట్రీ
- రాజీ కుదర్చిన పెద్దన్న ?

వివరాలు 2లో



నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం...

## పక్కా ప్రణాళికతో రహదారులు

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

2



షెడ్యూల్ కులాల వర్గీకరణ పై

## కుల సంఘాల నుండి అభిప్రాయ సేకరణ

- ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వెల్లడి
- ఆర్థిక స్థితిగతులపై అభిప్రాయ సేకరణ

వివరాలు 6లో...

## నేడు సీఎం పర్యటన

యలమందలో భారీ బందోబస్తు



వివరాలు 2లో



# సత్వర పరిష్కారమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించే దిశగా జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం కమిషనర్ ధ్యానచంద్ర సూచన మేరకు అధికారులు నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 10 ఫిర్యాదులు అందుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదులు అందించిన ప్రజలతో అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా ఇంజనీరింగ్‌లో 4, పట్టణ ప్రణాళిక 2, రెవిన్యూ విభాగంలో 2, ప్రజారోగ్యం, ఎస్టేట్ 1 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ బి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటంగ్ ఇంజనీర్ పి సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ వెంకటేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్ సీటీసీ స్విగ్గీ భాగస్వామ్యంతో.. విజయవాడ స్టేషన్‌లో అత్యధిక డెలివరీలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫారం స్విగ్గీ 21,793 డెలివరీలతో దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైలు ఆర్డర్‌లను అందించడం ద్వారా ఐఆర్ సీటీసీ స్విగ్గీ భాగస్వామ్యంలో విజయవాడ రికార్డు సృష్టించిందని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ్ భకూ తెలిపారు. రైళ్లలో కంఫర్ట్ ఫుడ్ నుండి డైనింగ్ అవుట్ అడ్వెంచర్స్ వరకు 2024లో విజయవాడ స్విగ్గీ ఎలా ఉంది అనే అంశాలపై చేసిన అధ్యయనం వివరాలను ఆయన వెల్లడించారు. విజయవాడ లో మునుపెన్నడూ లేని విధంగా ఆహారం పట్ల మక్కువతో 2024 జరుపుకుందన్నారు. స్విగ్గీ నగరంలో తన పాదముద్రను విస్తరించడంతో, విజయవాడ యొక్క ఆహార కథనంలో ఇది ముఖ్యమైన భాగంగా మారిందన్నారు. నగరవాసులు చికెన్ బిర్యానీపై 6.08 లక్షల ఆర్డర్‌లతో ఇది విజయవాడకు ఇష్టమైన వంటకం అని తేలిందన్నారు. వెజ్ ఇడ్లీ, వెజ్ దోస బ్రేక్‌ఫాస్ట్ స్టేపుల్స్ కి లక్షల ఆర్డర్లు వచ్చేయన్నారు. చిరుతిండి విషయానికి వస్తే, విజయవాడ క్రిస్పీ చికెన్ నగ్గెట్స్‌ను ఇష్టపడిందని, ఆ తర్వాత పొటాటో ఫ్రైస్ చికెన్ రోల్స్‌ను ఇష్టపడతారన్నారు. చాక్లెట్ లావా కేక్, బెల్జియన్ చాక్లెట్ వాఫిల్, బెల్జియన్ చాక్లెట్ కేక్ కి మంచి డిమాండ్ ఉందన్నారు. విజయవాడలో పండుగల సమయంలో కూడా ప్రత్యేకంగా ఆర్డర్ వచ్చాయని, రంజాన్ పండుగకు 9,571 ఆర్డర్‌లు లభించాయని, దీపావళి పండుగకు స్విగ్గీ కి పెద్ద ఎత్తున ఆర్డర్ లభించేయని కాజా, మిల్క్ కేక్, పూర్ణం బూరెలు, చూర్ణా వంటి ప్రత్యేకమైన డెజర్ట్‌లను ఎంచుకున్నారనీ చెప్పారు. మొత్తం మీద విజయవాడ నగరవాసులు ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్లకు స్విగ్గీ ను ప్రధానంగా ఎంపిక చేసుకున్నట్టు చెప్పారు.

## బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేయాలి

**ఎంపీడీవో జె విమాదేవి**




**మొవ్వ (డిసెంబర్ 30) మేజర్ న్యూస్:** కుటుంబాలలోని తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల మగ పిల్లల పట్ల వ్యత్యాసం చూపకుండా ఇద్దరినీ ఒకే రీతిలో సమాన స్థాయిలో పెంచి ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేయాలని మొవ్వ ఎంపీడీవో జె.విమాదేవి సూచించారు. మొవ్వ సి.డి.పి.ఓ. కార్యాలయంలో సోమవారం నిర్వహించిన"కిషోర్ వికాసం"కార్యక్రమం లో సచివాలయ స్థాయిలో ఎంపికైన సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారికి పలు సూచనలు ఇచ్చారు. అలాగే కిషోర్ బాలికల సైతం చదువుతోపాటు క్రీడలలో నాయకత్వ లక్షణాలలో నైపుణ్యం ప్రదర్శించి ఉన్నచోలుగాఎదిగి పలువురికి ఆదర్శవంతులుగా రూపొందాలని హితవు పలికారు. అలాగే బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వివరించారు. గ్రామాలలో బాల్యవివాహాలు అరికట్టేదిశలోఅంగన్వాడీ కేంద్రాలు, మహిళా పోలీసులు ముందుండాలని పిలుపునిచ్చారు. మొవ్వ క్లస్టర్ సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి(ప్రోగ్రాం కోఆర్డినేటర్),.పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ మహిత, ఈ. ఓ పి.ఆర్.డి ఎం.ఎస్.కె పరమాత్మ,హోమ్ సైన్స్ సబ్జెక్ట్ స్పెషలిస్ట్ జి కృష్ణవేణి, సి.డి.పి.ఓ. డి సుధారాణి, విద్యాశాఖ తరపున పి గౌరమ్మ (అధ్యాపకురాలు), ఎం శివకుమార్ (ఉపాధ్యాయులు), సిహెచ్ నాగ హిమజ (సిఆర్పి), హెడ్ కానిస్టేబుల్ పి మోహనరావు తదితరులు పాల్గొని తమ శాఖల ద్వారా కిషోర్ బాలికలకు అందించే సేవలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కంచికచర్ల మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ అవినీతి మీద చర్చ జరపండి

**కంచికచర్ల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** 2025 జనవరిలో జరగబోవు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో స్థానిక మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌లో జరుగుతున్నటువంటి అవినీతి మీద, అవకతవకుల మీద, మండల ఆదాయమునకు జరుగుతున్న నష్టం మీద చర్చ జరిగేలా అజెండా అంశాల్లో చేర్చాలని స్థానిక ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ కోరారు ఈ మేరకు సోమవారం మండల అభివృద్ధి అధికారి బి ఎం లక్ష్మీకుమారి, ఎంపీపీ బషీర్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుద్యోగ యువకులు తమ యొక్క వృత్తి నైపుణ్యంతో వ్యాపారాలు పెట్టుకోవడానికి షాపులు లేవని ఒకవేళ ఉన్నా సరే అద్దెలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపుల అద్దెలు నెలకు కేవలం 1700 అని తెలిసి తమ కూడా కేటాయించేలా బహిరంగ వేలానికి వెళ్లేలా చర్యలు తీసుకొనే విధంగా చెయ్యాలని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ర్యాలీ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ప్రచార జాత కార్యక్రమంలో భాగంగా యుటిఎఫ్ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ కాకినాడలో జనవరి 5, 6, 7, 8 వ తేదీల్లో జరుగుతున్న యుటిఎఫ 50 వసంతాల స్వర్ణోత్సవ సంబరాల వేడుకల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘంటసాల పాలెం రెవిన్యూగా విడగొట్టండి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల మండలంలో ఘంటసాల పాలెం గ్రామపంచాయతీని ఘంటసాల పాలెం రెవిన్యూగా విడగొట్టాలని అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సర్పంచ్ ధోని రజిని సోమవారం స్పందన లో అర్జీ అందించారు. సర్పంచ్ రజిని మాట్లాడుతూ మా పంచాయతీలో 1480 గ్రామ జనాభా కలిగి ఉన్నారని దానిలో మాల, మాదిగలు ఎక్కువ ఉన్నారన్నారు. మావి చిన్న గ్రామాలైన రెవెన్యూ ఎక్కువ ఉండటం అది ఘంటసాల రెవెన్యూలో కలిసి ఉండటం వల్ల మా రెవిన్యూ వాడుకోవటానికి ఇబ్బందిగా ఉందని దాన్ని వెంటనే ఘంటసాల పాలెం రెవెన్యూగా చేసి మా పంచాయితీ నిధులు మాకు మంజూరు చేసి పంచాయతీ ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని స్పందనలో సర్పంచ్ రజిని కోరారు



## ఘనంగా బీసీ నేత విక్రమ్ జన్మదిన వేడుకలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రంగు విక్రమ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సింగ్ నగర్ పైపుల రోడ్డు సమీపంలోని అతని కార్యాలయం వద్ద సోమవారం బీసీ సంక్షేమ సంఘం నేతలు విక్రమ్‌తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో అతనినీ సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు విక్రమ్ అధిరోహించాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా విక్రం మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క మిత్రుడికి ధన్యవాదాలు చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీల సమస్యలపై ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్, ఇంచార్జి బోను నరేష్, సిటీ అధ్యక్షులు పెంట కిరణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు జ్యోతి, రాము, జ్యోతి రామ్మోహన్ రావు, గద్దం బాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం మొట్టమొదటి జీవిత బీమా ఉత్పత్తి ఐసిఐసిఐ ఫ్రూ విష్ విడుదల

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన, జీవిత బీమా పరిశ్రమలో మొట్టమొదటి ఆరోగ్య ఉత్పత్తి 'ఐసిఐసిఐ ప్రూ విష్'ని విడుదల చేసింది. ఐసిఐసిఐ ప్రూ విష్ రొమ్ము, గర్భాశయ ముఖద్వార, గర్భాశయ క్యాన్సర్లు, గుండె జబ్బుల వంటి క్లిష్టమైన వ్యాధుల నిర్ధారణపై ఆరోగ్య కవర్ మొత్తంలో 100 శాతం తక్షణమే చెల్లిస్తుంది. ముఖ్యంగా, ప్రీమియం మొత్తం 30 సంవత్సరాల పాటు స్థిరంగా ఉంటుంది. ఈ ఉత్పత్తి యొక్క మరొక ముఖ్యమైన లక్షణం ప్రీమియం హాలీడే. అంటే కస్టమర్ ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ఎప్పుడైనా 12 నెలల పాటు ప్రీమియంలను చెల్లించకుండా ఉండే అవకాశం ఉంది. కస్టమర్‌లకు ప్రసూతి సమస్యలు, నవజాత పుట్టుకతో వచ్చే వ్యాధులకు సంబంధించిన కవర్ తీసుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది.

## కొత్త ఏసీ మోడల్‌లను ప్రారంభించేందుకు శామ్‌సంగ్ ప్రణాళిక

**విజయవాడ మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్, భారతదేశపు అగ్రశ్రేణి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, 2025లో ఒక డజనుకు పైగా ఎయిర్ కండిషనర్ల మోడళ్లను విడుదల చేయాలని యోచిస్తోంది. రూమ్ ఏసీ విభాగంలో ప్రాధాన్య బ్రాండ్‌గా మారాలని కోరుకుంటోన్న శామ్‌సంగ్ కొత్త ఏసీ మోడల్‌లు కంపెనీ యాజమాన్య బెస్పోక్ ఏఐ సొల్యూషన్‌ల ద్వారా అందించబడతాయి. శామ్‌సంగ్ యొక్క కొత్త ఏసీ శ్రేణి శక్తివంతమైన ఎయిర్ కండీషనర్ కోసం వినియోగదారుల డిమాండ్‌ను పరిష్కరిస్తుంది ఇది వేగవంతమైన, సౌకర్యవంతమైన శీతలీకరణ, ఇంధన ఆదా, సౌలభ్యం, మన్నికను గొప్ప సౌందర్యంతో మిళితం చేస్తుందని, ఈ ప్లాన్ గురించి డీలర్లు చెప్పారు.

## ట్రాఫిక్ నియమాలు అవగాహన తప్పనిసరి

**ట్రాఫిక్ సీఐ ఈ.రవికుమార్**



**విజయవాడ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని బెంజ్ సర్కిల్ ట్రాఫిక్ సీఐ ఈ.రవికుమార్ కోరారు. ట్రాఫిక్ అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం రమేష్ హాస్పటల్ జంక్షన్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పట్ల అవగాహన కల్పించారు. స్పెషల్ డ్రైవ్ హెల్మెట్ గురించి, రాష్ డ్రైవింగ్ చేయవద్దని తల్లిదండ్రులకి శోకం మిగలచవద్దని సీఐ కోరడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరలగురించి అవగాహనతో పాటు మత్తు పదార్థాలు సేవించవద్దని వాటివల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వివరించి మంచి భవష్యత్తుకి బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో సీఐతో పాటు ఎస్ఐ జి.వి.ఎన్.కుమార్ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు..

## ఆకతాయిల తాటతీస్తాం

### ఎస్పీఆర్ గంగాధర్ రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరిమితికి లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని కృష్ణాజిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు విజ్ఞప్తి చేశారు. 31వ తారీకు అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు సైలెన్సర్ తీసివేసి డిస్టబెన్స్ చేసిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, మహిళల పట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆకతాయిలను చట్టం పరిధిలో శిక్షిస్తామని, శాంతిభద్రతలు విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.

## ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :** నేటి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు పట్టణం లోని లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో సోమవారం జరిగిన జాబ్ మేళాలో మొత్తం 28 మంది యువతీ,యువకులు పాల్గొనగా అందులో ఎస్. ఐ. ఎస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో..01, ఎస్. బి. ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో...06, కె. ఎల్. గ్రూప్ లో.. 06 మందిని షార్ట్ లిస్ట్ చేసినట్లు లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వర రాజు తెలిపారు. యువత ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ సర్టిఫికెట్లు మాత్రమే కాకుండా విభిన్న నైపుణ్యాలను ప్రదర్శిస్తేనే ఉద్యోగాలు పొందగలుగుతారని ఆయన తెలిపారు. షార్ట్ లిస్టు చేసిన వారికి సదరు కంపెనీ నుండి అధికారిక ఉత్తర్వులు జారీ చేయబడతాయి. ఎంపిక అయిన వారిని స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ), కళాశాల చైర్మన్ రంగా పురం నరసింహారావ్, కళాశాల ప్రిన్సిపల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజు కళా శాల అధ్యక్షులు జల్లా తిరుపతిరావు, సెక్రెటరీ, కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, జాయింట్ సెక్రెటరీ, వి.వి.ఎల్. నారాయణ రావ్, పాలకవర్గ సభ్యులు జుటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు) కొల్లా నాగ రమేష్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి. ఎస్. ఎస్. డి. సి కోఆర్డినేటర్ రామతులసి, సీడాప్ నేను కోఆర్డినేటర్ అశోక్ పాల్గొన్నారు.

జయప్రద ఫౌండేషన్ వారి సహకారంతో..

## ఉచిత మెగా వైద్య శిబిరం




**వత్సవాయి, డిశంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో లింగాల గ్రామములో మంగళవారం జయప్రద ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడునని ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ వైద్య శిబిరములో గుండె వైద్య నిపుణులు, మోకాలు / కీళ్ళ వైద్య నిపుణులు,చెవి /ముక్కు /గొంతు వైద్య నిపుణులు, డెంటల్ దంత వైద్య నిపుణులు, సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు ఇవ్వబడునని తెలిపారు. కావున ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జయప్రద ఫౌండేషన్ తెలిపారు.

## బోగినేని రాజగోపాలరావు హై స్కూల్ పరిశీలించిన ట్రైనింగ్ కలెక్టర్, ఎంపీపీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కవులూరు గ్రామములోని బోగినేని రాజగోపాలరావు జిల్లా పరిషత్ హై స్కూల్ ను ట్రైనింగ్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తో కలిసి పరిశీలించిన జి. కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.అందరరు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.హై స్కూల్ రికార్డులను పరిశీలించారుఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, ఎం ఈ ఓ పజ్జురు నరసింహ రావు ఎం ఈ ఓ – 2 వీరాస్వామి పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.ఆర్ బయోగ్రఫీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి, మేజర్ న్యూస్ :** తన నియోజక వర్గంలో ఉన్న ఎలెక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెడన నియోజక వర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. బంటుమిల్లి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు "బయోగ్రఫీ" ఎం.ఎల్. ఎ. కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. బంటుమిల్లి బాచ్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాం బాబు), బంటుమిల్లి ఎం.పి.పి. వి.చినబాబు, బంటుమిల్లి డి.సి. చైర్మన్ కాశీ విశ్వేశ్వర రావు, బంటుమిల్లి సెయింట్ జాన్స్ అకాడమీ అండ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సాబు జాన్, కొమ్మా రెడ్డి కిషోర్, బంటు.మి.ల్లి, కృత్తివెన్ను మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, ఒడుగు తులసీ రావు, సీనియర్ పాత్రికేయులు పి.వి. వేంకటేశ్వర రావు, బి. రాధా కృష్ణ, సూర్య దిన పత్రిక మచిలీపట్నం బ్యూరో కె. సతీష్, పాత్రికేయులు కాగిత రాంబాబు, పెడన ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పి. రమణ, సుజ్ఞానం సతీష్, రిటైర్డ్ ఎ.ఎస్. ఐ. పరిమి కామేశ్వర రావు, పాత్రికేయులు వరద రాజులు, సత్యనారాయణ, పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలపాటి ప్రసాద్, బంటుమిల్లి మండల డిప్యూటీ తహసీల్దార్, ఎం. ఇ. ఓ తదితరులు పాల్గొన్నారు. తొలుత దివంగత పాత్రికేయులు మల్లిఖార్జున రావు (ఈనాడు మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్), కామ్రేడ్ పోసిన మోహన్ రావు, ఈదా రాంబాబు, అంగలూరి శ్రీనివాస రావు తదితరులకు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సంతాప ప్రకటన చేశారు.



# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## ప్రజా వేదికలో రూ.56.95 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నందివాడ, మేజర్ న్యూస్:** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని గుడివాడ ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాలకు చెందిన 25 మందికి మంజూరైన రూ.56 లక్షల 95 వేల,837 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక లేమితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు. గుడివాడ నియోజవర్గంలోని సమస్యలపై వచ్చే ప్రజల కోసం ప్రజావేదిక తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే రాము ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి సీనియర్ నాయకులు పిన్నమనేని బాబ్జి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు కాకొల్లు భస్మాకరరావు,పంద్రాజు సాంబయ్య, చాట్రగడ్డ రవి, లోయ శివాజీ, సీతయ్య, గూడపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సమావేశంలో పాల్గొన్న అయ్యంకి సురేష్ బాబు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ " ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు మంతెన శ్రీనివాస్ రావు., మైలవరం నియోజకవర్గ మహిళా చైర్మన్. చందా హైమావతి ఆధ్వర్యంలో" మైలవరం పంచాయితీ రాజ్ శాఖ అతిథి గృహం ఆవరణలో నియోజక వర్గ సభ్యుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు. అతిథులుగా ఆర్గనైజేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లంకపల్లి ఎంకోజి. కోప్పూరి ఏడుకొండలు. బాలస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, ఆర్గనైజేషన్ లక్ష్యాలలో ముఖ్యంగా ప్రతి సభ్యుడు మండల, గ్రామ స్థాయిలో" భారతీయ సంవిధానం 1950, సమాచార హక్కు చట్టం 2005, వినియోగ దారుల రక్షణ చట్టం 2019, భారతీయ న్యాయ సంహిత 2023, సందర్భా లను సారం తల్లి దండ్రులు వయో వృద్ధుల రక్షణ చట్టం, షెడ్యూల్ కులాలు షెడ్యూల్డ్ తెగల అకృత్యాలు నిరోధక చట్టం, మహిళా చట్టాలు, భూమి హక్కులపై అవగాహన సదస్సులు నిర్వహించి పౌరులు చట్ట ప్రకారం నడుచుకొనుటకు కృషి చేస్తూ, అవినీతి అదుపు దలకు కృషి చేయాలని అన్నారు.

## ఘనంగా అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం



**నందిగామ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణం లోని పాత బస్టాండ్ సెంటర్లో సోమవారం అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ మేరకు అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యానికి వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు షేక్ సైదా మాట్లాడుతూ రెస్టారెంట్లో రుచికరమైన బిర్యానీ, మీల్స్, చైనీస్, నార్త్ సౌత్ అన్ని రకముల ఐటమ్స్, తందూరి, రోటీ,స్టార్టర్స్ తదితర అన్ని రకముల ఐటమ్స్ లభించును. ప్రతిరోజూ సూచి శుభ్రతతో టెస్టింగ్స్ సాల్టు వేయకుండా కట్టెల పొయ్యిపై వంటకాలు నిర్వహిస్తామన్నారు. నందిగామ ప్రాంతాలలో క్యాటరింగ్, డోర్ డెలివరీ అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీలర్ల సంఘం మండల అధ్యక్షునిగా సంజీవరావు

క్రోసూరు, మేజర్ న్యూస్



క్రోసూరు మండలం డీలర్ల సంఘ అధ్యక్షునిగా 88 త్యాళ్లూరు గ్రామానికి చెందిన డీలర్ మాదాసు సంజీవరావు నియమితులైయ్యారు. సోమవారం క్రోసూరు రెవిన్యూ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంకు హాజరైన డీలర్లు సమావేశమైయ్యారు. సంఘ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని సంజీవరావు భరోసా ఇచ్చారు. సదరు మండల అధ్యక్షులుగా నియమితులైన సంజీవరావును సీనియర్ డీలర్లు కృష్ణంరాజు, నాగవరం సాయి, కొండవీటి లక్ష్మయ్య, హరిబాబుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సరం వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

మద్యం సేవించి వాహనాలు నడిపిన, అల్లర్లకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు

పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి. నారాయణస్వామి

పెదకాకాని మేజర్ న్యూస్:



నూతన సంవత్సరం వేడుకలు పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని పెదకాకాని ఎస్ హెచ్ ఓ టిపి. నారాయణస్వామి అన్నారు. అర్ధరాత్రి ఆరు బయట వేడుకలకు అనుమతులు లేవని, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలలో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మి కూడటం నిషేధం అన్నారు. ఆరుబయట ప్రదేశాలలో డీ జే లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టం వినియోగించ రాదని, అట్లా చేస్తే టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్లు రిజిస్టర్ చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడప రాదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసెంబర్ 31 న అర్ధరాత్రి మండల పరిధిలో అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా ఆటోమేటిక్ గా మీ వెహికల్ వివరాలు, మీ వివరాలు సేకరించి కేసులు పెట్టబడతాయని హెచ్చరించారు.

## సరస్వతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ

పెదకాకాని, మేజర్ న్యూస్ :

సరస్వతి ఫౌండేషన్ ఫౌండర్ కె.సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా బంగారు విజయభారతి ప్రార్ధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ, బలహీన వర్గాల జేఏసీ డి. విజయ ఇచ్చేశారు.అనంతరం 50 మంది వృద్ధులు, వితంతువులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సరస్వతి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సమాధానం, ట్రెజరర్ జి.దీనమ్మ, సెక్రటరీ మానస, సభ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డయల్ యువర్ కమిషనర్‌కి అందిన ఆర్జీలను విభాగాధిపతులే నేరుగా పరిష్కరించాలి

అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :



గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కారం చేయడానికి సచివాలయ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.

సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 34 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 9, అకౌంట్స్ విభాగంకి సంబంధించి 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి. వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలు

కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :



ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం (31వతేదీ) ఆఖరి రోజు అని గుంటూరు నగరపాలక కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను ఈ నెల 26న నగరంలోని 206 వార్డ్ సచివాలయాల నోటీసు బోర్డ్ ల్లో సందర్శనార్థం ప్రకటించామని తెలిపారు. నగర ప్రజలు సర్వే రిపోర్ట్ లోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు.

పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా మంగళవారం (31వ తేదీ) సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు విషయ పరిజ్ఞానపు పుస్తకాలు పంపిణీ

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ :-

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పరిజ్ఞాన పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే. సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఎస్ టి యు ఏపీ రాష్ట్ర సంఘం వారు ఈ విద్యా సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడు నిమిత్తం రూపొందించిన 150 రెండు పేజీలతో కూడిన ముఖ్యమైన విషయపరిజ్ఞాన పుస్తకాన్ని మండల పరిధిలోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి -2 వి శంకర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతి రావు, ఈవో %డ% ఆర్ది శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి. జ్యోతి, జి.అనిత, బి. పేర్సి రాజశ్రీ, పుస్తకాలకు ఆర్థిక సాయం అందజేశారు. సహాయం చేసినందుకు వారిని అధికారులు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు ఎం.జోసఫ్ గౌరవ అధ్యక్షులు ఎం.దేవపాల్,జిల్లా కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పిడుగురాళ్ళ,మేజర్ న్యూస్ :



పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు విధులను పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బహిష్కరించారు. అనంతపురం జిల్లా కోర్టుకు చెందిన న్యాయవాది బీవీ శేషాద్రి పట్ల అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుచిత ప్రవర్తన కారణంగా ఆయన మృతి చెందారని తెలియవచ్చింది. మృతి చెందినందుకు నిరసనగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కుమార స్వామి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధు లను బహిష్కరించి, వారి నిరసన వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, కంభంపాటి కోటేశ్వరరావు, కావూరి జాలరావు, కోపూరి వెంకటేశ్వర్లు, ఆతుకూరి సీతారామయ్య, లోకేశ్వరి, వెలిశల రామకృష్ణ ,ప్రశాంత్ నాయక్, బెల్లంకొండ అచ్చారావు, మదాసు వెంకటేశ్వరరావు, సాగర్, నవ్య, అయాజ్ అహమద్,ఎస్సీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు కు మరమ్మత్తులు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల సమీపంలో చేతిపంపు మరమ్మతులకు గురైంది. ఈ విషయం సర్పంచ్ తెల్లూరి సురేష్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా సర్పంచ్ వెంటనే స్పందించి పంపుకు మరమ్మతులు చేయించారు. ప్రజలు ఇబ్బందులు గురికాకుండా త్రాగునీరు అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

## కిషోర్ వికాసం మండల స్థాయి శిక్షణ తరగతులు




**చల్లపల్లి మేనర్ న్యూస్ :** చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయ సభ మందిరంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు చల్లపల్లి మండల ఈవోపీఆర్డి తోపాటు చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పి మాధవేంద్రరావు ఐ సి పి యస్ లీగల్ అడ్వైజర్ సైలజ డిసిపి కోఆర్డినేటర్ కిషోర్ సి హెచ్ ఓ సుమతి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జుజ్జువరపు ఇస్రాంతమ్మ చల్లపల్లి సూపర్వైజర్ ఆదిలక్ష్మి లతో పాటు తదితరులు పాల్గొన్నారు ఈ శిక్షణ తరగతుల్లో ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతో పాటు లిం గ విక్ష ఆత్మరక్షణ నాణ్యమైన విద్య బాలికల వేధింపులు బాల్య వివాహాలను అరికట్టడం మానవ అక్రమ రవాణా నైపుణ్యం ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు అంగన్వాడి కార్యకర్తలు ప్రజలలో అవగాహన తీసుకురావడానికి తమ వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలుపుతూ బాల్య వివాహాలను అరికట్టడంలో అంగన్వాడి ఏఎన్ఎం ఆశాలు కీలక పాత్ర పోషించవలసి ఉందన్నారు ఎక్కడైనా మైనర్ బాలికల వివాహం జరుగుతున్న బాలికల పట్ల వివక్షత చూపిస్తున్న వేధింపులకు గురి చేస్తున్న వెంటనే ఐసిడిఎస్ అధికారులకు సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సోమావతి అమావాస్య పురస్కరించుకుని దివిసీమ లోని దైవ క్షేత్రాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. శైవ క్షేత్రాలలో స్వామి వారికి అభిషేకాలు చేయించేందుకు,సోమావతి శివారాధన చేసేందుకు శైవ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానం మండల పరిధిలోని వేకనూరులో గల ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయం, మండల పరిధిలోని దక్షిణ చిరుహోలులంకలోని బాల శివశంకర భగవాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించుకున్నారు. ఆలయ నిర్వహకురాలు గుడిసేవ విజయలక్ష్మి ఆలయ అర్చకులు కూచిభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామివారికి గోత్రనామాలతో పూజలు అర్చనలు నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరించారు పలు జిల్లాల నుండి వచ్చిన భక్తులు ఆలయ ఆవరణలో గల పుట్టలో పాలు పోసి గణపతి కుమారస్వామి వార్లకు పసుపు, కుంకుమ, పూలు, పళ్ళతో పూజలు నిర్వహించి, టెంకాయలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లును ఆలయ నిర్వహకురాలు విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.



## బొకేలు తీసుకురావద్దు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలిసేందుకు వచ్చే వారు బొకేలు, గజమాలలు, దుశ్శా లువాలు తీసుకురావద్దని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. వాటికి పెట్టే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లు, ఎరైజర్ లు, షార్ప్నర్ లు, జామెంట్రీ బాక్సులు అందించాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు చాలు అని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్.టి. అభిమానులకు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పరామర్శ



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** అపరిష్కృతంగా వున్న తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని బంటుమిల్లి శివ గణేష్ కాలనీ మహిళలు సామాజిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులును కోరారు. ఆయన గత 30 ఏళ్ళుగా బంటుమిల్లి లోని ఎస్.టి. ప్రజలకు సామాజిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. బాసటగా వుంటున్నారు. ఆ చొరవతో వారు ఆయనకు తమ సమస్యలు ఏకరువు పెట్టారు.ఇక్కడ దాదాపు 130 మంది నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ఆయన కృషి చేశారు.అంతేకాకుండా అన్ని సమస్యలు పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి గురించి వారు వివరించారు. స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువస్తానని చెప్పారు. కొంత కాలంగా ప్రమాద కారణంగా నడవలేని స్థితిలో వున్న శీలం బాబు అను వ్యక్తికి వికలాంగుల పించన్ వచ్చేవిధంగా కృషి చేస్తానని ఎస్.ఎస్.ఆర్. చెప్పారు. ఎస్.ఎస్ ఆర్.ఆంజనేయులు ద్వారా తమకు పక్కా బిల్డింగులు మంజూరు అయినాయని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి ఎస్.టి.కాలనీ మంజూరుకు కృషిచేశారని, ఎస్.టి. కూటాలో తమకు పక్కా బిల్డింగులు చేయించడమే కాకుండా తమ బిల్డింగులు పూర్తిచేయించారన్నారు. ఎస్.టి. మహిళలు శీలం శివమ్మ, శీలం దుర్గమ్మ, శీలం జమలమ్మ, శీలం దుర్గ, శీలం జ్యోతి, శీలం బాబు, శీలం వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులుతో గత 30 ఏళ్ళుగా వున్న అనుబంధాన్ని వారు వివరించారు.

### కాగిత కృష్ణప్రసాద్ ని సత్కరించిన ఎస్. ఎస్. ఆర్.



**బంటుమిల్లి, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కృష్ణా జిల్లా పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన తండ్రి దివంగత శాసన సభ్యులు కాగిత వెంకట్రావుతో తనకు వున్న 45 ఏళ్ళ అనుబంధాన్ని గురించి చర్చించారు. స్థానికంగా జరగనున్న ఎలెక్ట్రానిక్, ప్రింట్ మీడియా సమావేశానికి తాను రావడం జరిగిందని ఇది ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు చెప్పారు. తాను తప్పనిసరిగా ఈ సమావేశానికి రాగలనని, పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం తాను కృషిచేస్తానన్నారు.

# షెడ్యూల్ కులాల వర్గీకరణ పై కుల సంఘాల నుండి అభిప్రాయ సేకరణ




**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పల్నాడు జిల్లా నరసరావుపేట పరిధిలో యలమంద గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సీఎం రాక సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పర్యవేక్షణలో పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వీవీఐపి కాన్వాయ్ ట్రయిల్ రన్ పల్నాడు జిల్లా పోలీసులు సోమవారం నిర్వహించారు. తదనంతరం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాటు చేసిన బందోబస్తు పోలీస్ అధికారులు,సిబ్బందికి యల్లమంద గ్రామ కోదండ రామాలయం ప్రక్కన కళ్యాణ మండపం వద్దా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రీఫింగ్ ను ఐజీ ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ ఎస్పీ మాట్లాడుతూ ప్రజావేదిక పేదల సేవలో సభకు హాజరు అయ్యే ప్రజలకు అనుగుణంగా పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 3 అడిషనల్ ఎస్పీ లు, 7 మంది డిఎస్పీ లు, 30 మంది సిఐ లు,99 మంది ఎస్.ఐ లు, 177 మంది ఏఎస్ఐ/హెచ్ సి లు, 320 మంది పిసి లు, 44 మంది ఉమెన్ పి సి లు,23 మంది ఉమెన్ హెూం గార్డ్,281 మంది హెూంగార్డులు, ఏ.అర్/ స్పెషల్ ఫోర్స్ సుమారు136 మంది ఉన్నారు. అందరూ కలిపి సుమారు 1120 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కావున పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించాలి. వీవీఐపిలు, వీఐపీలు సంచరించే హెలిప్యాడ్, పెన్షన్ పంపిణీ లో భాగంగా పెన్షన్ అందుకొనే లబ్దిదారుల ఇళ్ళ వద్ద, కోదండ రామాలయం వద్ద,సభా ప్రాంగణము , కోటప్పకొండ రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకుంటూ,వారి వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి వారికి తెలియపరచాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే మీ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన సదరు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యటన ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలి. వాహనదారుల తో, ప్రజలతో ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది ఎంతో సంయమనం వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వద్ద వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు.

# థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం అందుకే మానేశా..

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలపై స్పందించారు. ప్రేక్షకుల అనుభూతిని పాడు చేయడం నాకు ఇష్టం లేదు. నేను నటించిన మూడో సినిమా తర్వాత థియేటర్‌కు వెళ్లడం మానేశా. సినిమా విడుదలైన రోజు ప్రతీ నటుడికి పరీక్ష సమయం. బహుశా ఆయన అందుకే థియేటర్‌కు వెళ్లి ఉంటారు. ఏ నటుడైనా ఎందుకు థియేటర్‌కు వెళ్లాలనుకుంటాడో తెలుసా? సినిమా బాగాలేకపోతే తిడతారు. అలాగే బాగుంటే ప్రశంసిస్తారు. అందరికీ స్తుతించడం కావాలి. దేవుడిని కూడా మనం స్తుతిస్తాం. 'నువ్వు గొప్పవాడివి స్వామి' అని పొగుడుతాం. మీరు (విలేకరులు) ఆర్టికల్ రాస్తే, 'బాగుంది' అంటే సంతోషపడతారు. నటుడు కూడా తన నటనకు ప్రేక్షకులు ఎలా స్పందిస్తున్నారో చూడాలనుకుంటారు. వాళ్ల నుంచి వచ్చే ప్రశంస వెలకట్టలేం"

"ఇటీవల నేను విజయనగరం ప్రాంతంలో తిరుగుతుంటే, ప్రతి నాలుగు కిలోమీటర్లకు పోలీసులు వచ్చి 'మీరు ఆగాలి.. ఇక్కడే ఆగిపోవాలి' అనడం మొదలు పెట్టారు. నేను ఉత్సాహంతో వెళ్లడం వేరు. నాతో పాటు అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నారని అర్థమైంది. దారి మధ్యలో ల్యాండ్‌మైన్స్ ఉండొచ్చు. సడెన్‌గా ఎవరైనా కాల్పులు జరపవచ్చు. నకిలీ ఐపీఎస్ ఉండొచ్చు (నవ్వులు). అలాగే, గత కొన్నేళ్లుగా చాలా మంది హీరోలు విడుదల రోజున థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటం మానేశారు. నాకు తెలిసి చిరంజీవి ముఖానికి మాస్క్ వేసుకుని, ఎవరికీ కనపడకుండా ఒక్కరే వెళ్లి సినిమా చూసి వచ్చేవారు. ఇప్పుడు కెమెరాలు పెరగడం వల్ల కుదరలేదు. నేను ఎక్కడికైనా బయటకు వెళ్తే, జనాలు నన్ను చూడటానికి, ఒకరిపై ఒకరు పడిపోతుంటారు. కొన్నిసార్లు నాకు బందోబస్తుగా వచ్చిన పోలీసులు, కవరేజ్‌కు వచ్చిన విలేకరులు నలిగిపోతుంటారు. హీరోలు, నాయకులు బయటకు వచ్చి అభివాదం చేయకపోతే, పొగరనుకుంటారు. చేయి ఊపడం ఎంజాయ్ చేయడం కాదు. (మధ్యలో ఓ విలేకరి స్పందిస్తూ.. సినీ ఇండస్ట్రీలో ఎవరినీ అల్లు అర్జున్‌లా అరెస్ట్ చేయలేదని కూడా చర్చ నడిచింది) దట్ ఈజ్ రేవంత్‌రెడ్డి. ఆ స్థానంలో నేనున్నా అలాగే చేసేవారు. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఆయన రేవంత్‌రెడ్డి. ఇక్కడ విషయం ఏంటంటే, 'నువ్వు ఎవరు' అన్నది కాదు. నీ ద్వారా ఏం జరిగింది? అన్నదే ముఖ్యం"

**సంధ్య థియేటర్ ఘటన.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన పవన్‌కల్యాణ్**

"ఒక పరిశ్రమ కావాలంటే, దానికొక స్టేటస్ ఉంది. ఇటీవల టూరిజానికి ఇచ్చాం. ఫిల్మ్ ఇండస్ట్రీకి కూడా అది రావాలి. వాళ్లు కూడా కొన్ని తప్పులు సరిదిద్దుకోవాలి. క్రమశిక్షణగా ఉండాలి. చెప్పే కథలు, మార్కెటింగ్, ఉపాధి ఇలా అన్నీ చూసుకోవాలి. చాలా సంస్కరణలు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి. ఒక్కో జిల్లాకు ఒక్కో వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. సినిమా ఇండస్ట్రీలోనూ ఉన్న వాళ్లలో అనేక రకాల నేపథ్యాలు కలిగి ఉన్నారు. అంతా ఒక్కటి కావాలి." "సినిమాలే కాదు, టెలివిజన్ మీడియాలోనూ క్వాలిటీ పెంచాలి. అందుకే నేను పర్యటనలు చేసి, అవసరమైన ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటాం. పాతిక లక్షల బడ్జెట్ పెట్టుకుంటే, ఏపీలో ఎక్కడెక్కడ షూటింగ్ తీసుకుంటే ఆ బడ్జెట్ సరిపోతుందో, చెప్పేలా ఒక బుక్‌లెట్ తీసుకురావాలన్నది ఆలోచన. ఫిల్మ్ ఇండస్ట్రీలో టెక్నికల్ టీమ్ పెరగాలి. క్వాలిటీ ఫిల్మ్ మేకింగ్ పెరగాలంటే, పోటీ కూడా ఉండాలి" "తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ గ్లోబల్‌గా మరింత రాణించాలంటే మానవ వనరుల అభివృద్ధి లేకుండా అది జరగదు. మన తెలుగు ఇండస్ట్రీలో ఎంతమందికి సాహిత్యంపై అవగాహన ఉంది? గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ ఎంతమందికి తెలుసు? ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి ప్రభుత్వాలకు ఎంతో ఆదాయం వస్తుంది. అలాగే, ఇండస్ట్రీ ఎంతో మందికి ఉపాధినీ కల్పిస్తోంది. సాహిత్యం నేపథ్యంతో కూడిన స్క్రూల్స్, స్టోరీ టెల్లింగ్, కల్చరల్ స్కూల్స్ రావాలి" అని పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు...

# నగరంలో ఆస్తి, ఖాళీ స్థల, నీటి మీటర్ల బకాయిలు వసూలు చేయాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి, మీటర్ల బకాయిల వసూళ్ళకు చర్యలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్లు వేగవంతం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్షించి, వసూళ్లు లక్ష్యానికి తగిన విధంగా లేవని, రాబోవు రెండు రోజుల్లో వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. పన్ను వసూళ్లలో నిర్లిప్తత సరికాదని, మార్చి నాటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని, పురోగతి లేకుంటే చర్యలు తప్పవన్నారు.

నగరంలో త్రాగునీటి సరఫరాకి నగరపాలక సంస్థ నిధులు అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని, కాని నీటి పన్ను, నీటి మీటర్ల పన్ను వసూళ్లలో చాలా వెనుకబాటు ఉందన్నారు. నీటి మీటర్ల చార్జీలు చెల్లించని వారి ట్యాప్ కనెక్షన్ లు తొలగించాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయి ఉన్న అపార్ట్మెంట్ల నుండి వసూళ్ళకు రెవెన్యూ అధికార్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మొండి బకాయిదార్ల లిస్టులు సిద్ధం చేయాలని, వారి నుండి వసూళ్ల డిప్యూటీ కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని, స్పందించని మొండి బకాయిదార్ల నివాసాలకు ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

నగరంలో అభివృద్ది పనులకు, మౌళిక వసతుల కల్పనకు నిధులు అవసరమని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, రెహ్మాన్, సాదిక్ భాష, రవి కిరణ్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు : ఏస్. ఐ .సతీష్

**మాచవరం, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సతీష్ విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న రాత్రి మండల కేంద్రమైన మాచవరంలో గానీ , మండలంలో అన్ని గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ కొన్ని సూచనలు చేసినారు, నిబంధనలు అతిక్ర మించిన వారిపై కేసులు నమోదు చేస్తాము అని సూచించినారు అన్ని గ్రామాలలో గాని రాత్రి 11గంటల తరువాత షాపులు, హెూటల్స్, మూసివేయాలి. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం, గుంపులుగా తిరగడం వంటి చర్యలు చేయకూడదు. చిన్న రెస్టారెంట్లు లో నిబంధనలు అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. యువకులు బైకులపై తిరుగుతూ సైలెన్సర్లు తో న్యూసెన్స్ చేసే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు..




# అభివృద్ధి పదంలో అగ్రగామి కాకతీయ కోఆపరేటివ్ సొసైటి

## సంస్థ చైర్మన్ డిఎల్. కాంతారావు

**తెనాలి, మేజర్ న్యూస్ :**

ఖాతాదారుల ఆదరణతో చూరగొంటూ కోఆపరేటివ్ సొసైటి ద్వారా మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి తెస్తున్నామని సొసైటీ చైర్మన్ డి.ఎల్. కాంతారావు పేర్కొన్నారు.సోమవారం స్థానిక కొత్తపేటలోని సంస్థ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సంస్థ చైర్మన్ డిఎల్ కాంతారావు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూన్న కాకతీయ కోపరేటివ్ సొసైటీ సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు, విలువలకు ప్రాధాన్యం ఇస్తు ప్రారంభించిన తమ సంస్థ నేడు 11 బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకుని రూ. 132 కోట్ల మేర డిపాజిట్లు,రూ. 110కోట్లమేర రుణాలు సమ కూర్చి ప్రజలకు తగువిధమైన బ్యాంకింగ్ సేవలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ సొసైటీ ఖాతాదారుల మన్నలు పొందుతుందని, మరిన్ని సేవలందించేందుకు సొసైటీ యాజమాన్యం, సిబ్బంది సమన్వయంతో సొసైటీ సేవల,సమయాన్ని పెంపుదల చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్ లు , కటారి వాసుదేవ నాయుడు ,షేక్ ఖలీల్ ,తన్నీరు శ్రీనివాసరావు, వేదాంతం సుబ్రమణ్య శాస్త్రి, పి.ఎస్ ఆర్ బ్రహ్మాచార్యులు, ,దావులూరు చక్రధర చౌదరి , పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న శశి గ్రూప్స్ కేక్స్ మేళా

**తెనాలి, మేజర్ న్యూస్ :**

నాణ్యతా ప్రమాణాలతో పాటు రుచి శుచి ప్రమాణాలు పాటిస్తూ శశి గ్రూప్ సంస్థ తినుబండారాలు విక్రయంలో ఖాతాదారుల మనల్ని పొందుతునాదని శశి గ్రూప్ సంస్థ చైర్మన్ వుప్పల వరదరాజులు అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని శశి డెలిషియస్ ప్రాంగణంలో సోమవారం న్యూ ఇయర్ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం మాదిరిగానే కేక్స్ మేళాను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు అనంతరం అభిమానులు, శ్రేయోభిలాషులు సమక్షంలో కేక్స్ మేళాను ప్రారంభించిన వరదరాజులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా, వినియోగదారుల ఆదరాభిమానాలతో, సమస్త ముందుకు సాగుతుందన్నారు. కాగా వివిధ రకాల ఆకృతులలో వివిధ సైజుల న్యూ ఇయర్ కేక్స్ చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.



# దెబ్బలు పడతాయి రా! బాబు దెబ్బలు పడతాయి రా..!

**విచక్షణారహితంగా బెత్తంతో ఉపాధ్యాయుడి దండన...**

**మా పిల్లలకు రక్షణ లేదా? ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు?**

**తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడి దెబ్బలు తాళలేక విద్యార్థులు, తల్లిదండ్రుల గగ్గోలు**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మా పిల్లలకు రక్షణ లేదా? ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా కొట్టడంలో గల ఆంతర్యం ఏమిటి? పిల్లల ఆర్తనాదాలు, శరీరం పై వాతలు చూడలేక ఆవేదనతో తాము పాఠశాల కు వచ్చాం అని, విషయం పూర్తిగా తెలుసుకోవడానికి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యా యులు అందుబాటులో లేరని సెలవు పెట్టినట్టుగా తెలిసిందని తల్లిదండ్రులు అన్నారు. ఈ ఉపాధ్యాయుడు శనివారం నాడు విద్యార్థులను విచక్షణా రహి తంగా కొట్టడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సెలవు దినం అయినందున సోమవారం ఉదయమే పాఠశాలకు వచ్చి తమ నిరసన తెలిపారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అక్కడకి ఏఎస్ఐ కూడా రావడం జరిగింది. ఈ ఉపాధ్యాయుడు సోమవారం సెలవు పెట్టినట్లుగా తెలు స్తోంది. తప్పు చేయకపోతే సెలవు పెట్టి వెళ్లడంలో గల ఆంతర్యం ఏమిటి? అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠ శాల హెచ్ఎం తో, పాఠశాలలో జరుగుతున్న అస్తవ్యస్త పరిణామాలపై చర్చిం చారు. అంతేకాదు ఆ ఉపాధ్యాయుడిని, సస్పెండ్ చేసి, ఇక్కడ నుండి తక్షణమే బదిలీ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం నాడు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు సకాలంలో తన తరగతికి హాజరు కాలేదని విచక్షణారహితంగా దాదాపు 25 మంది పిల్లల్ని, దండించారని ఆవేదన చెందారు. తాము మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యువ కెరటాలు కార్యక్రమం విజయవంతం కావడానికి, రిహార్సల్స్ కి వెళ్ళినట్లుగా విద్యార్థులు తెలుపుతున్నారు. ఇది కూడా విద్యలో భాగమే కదా అని అన్నారు. అయినా తాము సకాలంలోనే హాజరయ్యామని తరచూ ఉపాధ్యాయుడు కొట్టడం వల్ల, మందలించడం వల్ల, గత్యంతరం లేక తమ తల్లిదండ్రులకు ఈ విషయం శనివారం తెలిపామని విద్యార్థులు తెలియజేశారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు తమను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా దండించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక తమతో 50 వరకు గుంజీలు కూడా తీయించారని, తెలిపారు. ఆడపిల్లలు, మగ పిల్లలు అనే తేడా లేకుండా విచక్షణారహితంగా ఉపాధ్యాయుడు దండించడం ఏమిటి? అని, ఉపాధ్యాయులంటే తమకు గౌరవం అని, కళ్ళతో భయపెట్టాలి గాని, భౌతిక దాడులు ఎందుకని తల్లిదండ్రులు శిరిగినేని లక్ష్మీ ప్రసన్న, బొట్ల సుబ్రహ్మణ్యం, కర్రె రాజేష్, తీవ్ర ఆగ్రహంతో సోమవారం హెచ్ఎం ని కలుసుకోవడానికి పాఠశాలకు వచ్చారు. తమ పిల్లల్ని వీపు మీద, చేతుల మీద కాళ్ళ మీద, విచక్షణారహితంగా ఉపాధ్యాయుడు కొట్టడంలో గల ఆంతర్యం ఏమిటి? అని ప్రధానోపాధ్యాయినిని,ప్రశ్నించారు. తమకు ఉపాధ్యాయులు అంటే ఎనలేని గౌరవం, మర్యాద, అని ఇంత విచక్షణారహితంగా ఒక ఉపాధ్యాయుడు కొట్టడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తల్లిదండ్రులు తమ బాధను వ్యక్తం చేశారు.విద్యా కమిటీ చైర్మన్ మన్నెం వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తమ పాఠశాలలోని పిల్లల్ని విచక్షణారహితంగా దండించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, తాము ఈ విషయం బందరు ఎంపీ దృష్టికి, మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ఉపాధ్యాయుడు ఇక్కడ పనిచేయడానికి వీలు లేదు, తక్షణం సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. విషయాన్ని ప్రధానోపాధ్యాయి నికి, డి వై ఈ ఓ కి, ఎం ఈ ఓ కి తెలిపామన్నారు.ఇన్చార్జి డి ఈ ఓ శేఖర్ సింగ్, ఎంఈఓ 1 దుర్గాప్రసాద్, ఎం ఈ ఓ 2 గురుప్రసాద్ లు పాఠశాలలో జరిగిన విషయాలు విచారణ చేయడానికి సోమవారం విచ్చేశారు.ఈ విషయమై మీడియా ఇంచార్జ్ డిఈవో ని ప్రశ్నించగా విషయం తెలుసుకుందామని వచ్చామని తేల్చిగా చెప్పడం గమనార్హం.తల్లిదండ్రులు మాత్రం, తాము ఇంత తీవ్ర ఆవేదనలో ఉంటే, విషయం తెలుసుకోవడం ఏమిటి? పిల్లలపై అధికారులకు ఇంతేనా ప్రేమ? అని తీవ్ర స్వరంతో విద్యా కమిటీ చైర్మన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు.

## ఆహ్లాదకర వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**ఎస్ఐ సూర్య శ్రీనివాస్**



**జగ్గయ్యపేట, డిశంబర్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో రూరల్ ప్రజలకు,పోలీస్ అధికారులు హెచ్చరిక జారీ చేసారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు,ఐపిఎస్ ఆదేశాల మేరకు డీసీపీ కె.యం మహేశ్వర రాజు నేతృత్వంలో ఏసీపీ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట సీఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయటమైనదని చిల్లకల్లు ఎస్ ఐ సూర్య శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణం నూతన సంవత్సర వేడుకలను నిబంధనలు పాటిస్తూ పండగను జరుపుకోవాలని అన్నారు. ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ,పోలీసు విధించే కఠిన చర్యల నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు చిల్లకల్లు ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**ఎస్ఐ బి.రాజు**




**జగ్గయ్యపేట, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** పట్టణంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు,ఐపిఎస్ ఆదేశాలమేరకు డిజిపి కె.ఎం మహేశ్వర రాజు నేతృత్వంలో ఏసీపీ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట సీఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకొనే నూతన సంవత్సర వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయటమైనదని పట్టణ ఎస్ఐ రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను పండగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పట్టణ ప్రజలకు సూచనలు చేస్తూ అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదని రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనము నడపరాదని వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ తో నడపరాదని మద్యం సేవించి వాహనములు నడపరాదని ప్రధాన రహదారులు అయిన జగ్గయ్యపేట రోడ్డు పట్టణ పరిధిలో హైవే రోడ్డు, సిసి రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడునని ఆయన అన్నారు.

## క్రమశిక్షణ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**ఎస్ఐ ఉమామహేశ్వరావు**



**వత్సవాయి,డిశంబర్ 30, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో మండల ప్రజలకు పోలీస్ అధికారులు హెచ్చరిక జారీ చేసా రు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర్ బాబు,ఐపిఎస్ ఆదేశాలమేరకు డిసిపి కె. యం.మహేశ్వర రాజు నేతృత్వంలో ఏసీపీ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట సీఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నూ తన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వ హించుకొనే పండగ వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పని సరి చేయటమైనదని వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరావు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆహ్లాదకర వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలం దరూ ఆహ్లాదకర వాతావరణంలో నూ తన సంవత్సర వేడుకలు నిర్వహించు కోవాలని కోరారు ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, జిల్లా పోలీసు కమిష నర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాలతో డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకొను వేడుకలకు ప్రజల భద్రతను దృష్ట్యా పోలీసులు సూచిం చిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎలాంటి ర్యాలీల కు అనుమతి లేదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, డిజె సౌండ్, బాణసంచా లాంటివి నియంత్రించాలని, పక్కవా రికి ఎలాంటి ఇ బ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిబం ధన అతిక్రమిస్తే తగిన చర్యలు తప్పని హెచ్చరించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశా మని ప్రజలందరూ ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకో వాలని తెలిపారు.ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రోన్ కెమెరాల నిఘా నీడలో నందిగామ

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి**

**నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు**

**సీఐ వై వి ఎల్ నాయుడు**



**నందిగామ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణంలో డ్రోన్ కెమెరాల పనితీరును నందిగామ సిఐ వైవియల్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాల నిఘా నీడలో ఉంటున్నామన్న విషయం ప్రజలు గమనించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ సిఐ వైవియల్ నాయుడు హెచ్చరించారు. అలాగే పోలీసు కమిషనర్ ఎస్. వి రాజశేఖర్ బాబు ఐ. పి. ఎస్. నందిగామ ఏసిపి తిలక్ ఆదేశాల మేరకు 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేయుట మైనదని తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనములు నడుప రాదు.... గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేదీ రాత్రివేళ కేకులు వేస్తూ వాహనములపై తిరుగ రాదు. డిసెంబర్ 31వ తేదీ రాత్రివేళ నగరంలో గస్తీ ముమ్మరంగా వుంటుంది.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేగం తో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోన బడును కాబట్టి ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని వివరించారు.

## మంత్రివర్గం నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

**మొవ్వ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, కేంద్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలతో పాటు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు సోమవారం కూచిపూడి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.